## *INTER COLLEGIATE MEN TOURNAMENT FOR THE YEAR 2016 – 2017*

## *HOSTED BY OSMANIA DEGREE COLLEGE, KURNOOL*






3
TERANGA


G.V.R.S. GOVERNMENT DEGREE
WELCOME
UNIVERSITY, KU
LLEGIATE WEIGHT LIFTING
COMPETITIONS
GOVT. DEGREE COLLEGE, DH
NAAC 'B' GRADE

# ముగిసిన ఆర్‌యూ క్రీడలు



ఫుట్‌బాల్ విజేత ఉస్మానియా జట్టు



హాకీ విజేత నందికొట్కూరు బసిరెడ్డి కళాశాల జట్టు

**కర్నూలు (క్రీడలు, బీక్యాంపు), న్యూస్‌టుడే:** స్థానిక జిల్లా క్రీడాప్రాధికారికసంస్థ మైదానంలో జరుగుతున్న రాయలసీమ విశ్వవిద్యాలయం అంతర కళాశాల పురుషుల క్రీడాపోటీలు ముగిశాయి. సోమవారం చివరిరోజు పలు క్రీడాంశాల్లో తుది పోటీలు జరిగాయి. ఉస్మానియా కళాశాల, ఆదోని ఆర్ట్స్ కళాశాల జట్ల మధ్య జరిగిన ఫుట్‌బాల్ పోరు ఆసక్తికరంగా సాగింది. ఇరు జట్లు 2-2 చేయగా షూటౌట్‌లో ఉస్మానియా 1-0 తేడాతో విజయం సాధించింది. హ్యాండ్‌బాల్‌లో బాలశివ, సెయింట్ జోసెఫ్ కళాశాలపై 41-31 తేడాతో విజేతగా నిలిచింది. ఖోఖోలో యర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు, ఆదోని ఆర్ట్స్ కళాశాలపై విజయం సాధించింది. బాస్కెట్‌బాల్‌లో ఉస్మానియా కళాశాల జట్టు, సెయింట్ జోసెఫ్ కళాశాలపై 45-34 తేడాతో విజేతగా నిలిచింది. సెపక్‌తక్రా పోటీల్లో మాస్టర్స్ డిగ్రీ కళాశాల జట్టు, ఉస్మానియా కళాశాలపై 2-0 తేడాతో విజయం సాధించింది. హాకీలో నందికొట్కూరు బసిరెడ్డి కళాశాల జట్టు, నందికొట్కూరు వైష్ణవి కళాశాలపై 6-4 గోల్స్ తేడాతో టైటిల్ సాధించింది. అనంతరం విజేతలకు ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ నిజాముద్దీన్, విద్యాలయ క్రీడల సమన్వయకర్త శివకిషోర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు రఫిక్ అహ్మద్, డా॥వై.కల్యాణ్‌కుమార్, డా॥కన్నా, డా॥మత్తయ్య, జగన్నాథ్‌రెడ్డి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.